RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
MANA SAKSHI GONTHUKA TELUGU PAPER
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి118 పేజీలు 04 ఆదివారం12అక్టోబర్2025







## రాహుల్ లాగే తేజస్వీకి
# ఘోర ఓటమి

మన సాక్షి గొంతుక డెస్క్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వ్యూహకర్తగా మారిన ప్రశాంత్ కిషోర్ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ యాదవ్ తన సొంత నియోజకవర్గమైన రాఘోపూర్‌లో పోటీ చేస్తే, ఆయనకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి అమేథీలో ఎదురైన చేదు అనుభవమే ఎదురవుతుందని పీకే హెచ్చరించారు.జన్ సురాజ్ తరపున రాఘోపూర్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగితే, తేజస్వీ యాదవ్ రెండు సీట్లలో పోటీ చేయాల్సి వస్తుందని పీకే స్పష్టం చేశారు

# 48 గంటల టైమ్ ఇస్తున్నా

మన సాక్షి గొంతుక డెస్క్ మధుకర్ ఆత్మహత్యకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని.. అందుకు పోలీసులకు 48 గంటల సమయం ఇస్తున్నానని డెడ్‌లైన్ పెట్టారు. మధుకర్‌ను వేధించిన పోలీసు అధికారులను కూడా సస్పెండ్ చేయాల్సిందేనని అన్నారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు మించి కాంగ్రెస్ అరాచకాలు కొనసాగుతున్నాయని కామెంట్ చేశారు. నక్సలైట్ల తూటాలకే భయపడని తెగింపు బీజేపీ కార్యకర్తలదని.. కాంగ్రెస్ అరాచకాలను ఎదిరిస్తామని ఫైర్ అయ్యారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ సర్కార్‌కు వత్తాసు పలికే పోలీసులకు చుక్కలు చూపిస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. గూండాగిరి చేసే నాయకులను యూపీ తరహాలో శిక్షిస్తామని బండి సంజయ్ తెలిపారు.



# నేటి నుండి పోలియో చుక్కల పంపిణీ

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టింది. హైదరాబాద్ జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలు 5,17,238 మంది ఉండగా వారికి శనివారం అర్ధరాత్రి నుండి 14వ తేదీ అర్ధరాత్రి వరకు నిరంతరంగా పోలియో చుక్కలు వేయనున్నారు . ఈ మేరకు హైదరాబాద్ జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటి వివరాలు వెల్లడించారు .

# బీసీ రిజర్వేషన్లతోనే లోకల్ ఫైట్

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈ అంశాన్ని వదిలేయకుండా సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో అక్కడ వెసులు బాటు దొరుకుతుందనే ఆశాభావంతో తామున్నామని మహేశ్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్ లు అడ్డుకోవడంతో అసలైన ముద్దాయి బీజేపీ యేనని ఆ పార్టీపై ఆయన దుమ్మెత్తి పోశారు. బీజేపీ, బీఆర్ఎస్ లు కలిసే బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయని మహేశ్ ఆరోపించారు. బీసీ ల రిజర్వేషన్ ఫైల్ గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్ లో ఉంచారన్నారు. గవర్నర్ ను నియమించేది ఎవరో అందరికీ తెలిసిందేనన్నారు. మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకుంటున్నారని ఇది బీసీ సమాజం గమనిస్తోందని మహేశ్ అన్నారు.



# 16న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

మన సాక్షి గొంతుక డెస్క్ ఈ నెల 16వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కానున్నది. ఈ భేటీలో బీసీ రిజర్వేషన్ల శాతం పెంపును హైకోర్టు నిలిపివేయడం, బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ పై ఏపీ ప్రభుత్వం ఇచ్చిన టెండర్ నోటిఫికేషన్, కర్నాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు ప్రధాన అంశాలుగా ప్రధానంగా చర్చ జరగనుంది



# టీ స్క్వేర్ తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలి

మన సాక్షి గొంతుక డెస్క్ స్క్వేర్ భవనం అనేది ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దీనికి సంబంధించి నవంబర్ నెల చివరి నుంచి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు.సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'టీ స్క్వేర్ నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. టీ స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలి. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో భవనాలను పరిశీలించాలి. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఏఐ హబ్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలిలిఅని సూచించారు.






## పోగొట్టుకున్న మొబైల్ ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి బాధితునికి


### అందజేసిన రామకృష్ణాపూర్ పోలీసులు

మనసాక్షి గొంతుక న్యూస్: రామకృష్ణాపూర్ రామకృష్ణాపూర్ పట్టణంలో నివాసం ఉండే పురుషోత్తం గంగులు యాదవ్ (జర్నలిస్ట్) జూలై నెలలో తన యొక్క మొబైల్ కనపడటం లేదని,ప్రయాణం చేస్తున్నా సమయంలో ఎక్కడో పడిపోయినదని ఆన్లైన్ లో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదు ఆధారంగా అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా మొబైల్ యొక్క ప్రస్తుత స్థితిని, మొబైల్ ఉన్నటువంటి ప్రదేశాన్ని సి ఈ ఐ ఆర్ ద్వారా కనుక్కొని, అట్టి మొబైల్ ను స్వాధీనం చేసుకోని, ఈ రోజున బాధితుడికి పోలీస్ స్టేషన్ లో రామకృష్ణాపూర్ ఎస్.ఐ.. రాజశేఖర్ అందించాడు ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్లు ఓంకార్, అఖిల్ పాల్గొన్నారు.

## ఏట మధుకర్ కి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్: భీమారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్ గౌడ్ జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నూర్ కంటిస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ పిలుపుమేరకు భీమారం మండలం కేంద్రంలో భీమారం మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ మాట్లాడుతూ వేమనపల్లి అధ్యక్షుడు ఏట మధుకర్ మరణానికి కారకులైన వారిని ఏదైతే సూసైడ్ లేక లో పేర్లు ఉన్న ముగ్గురు కాంగ్రెస్ నాయకులను వెంటనే శిక్షించాలని కాంగ్రెస్ నాయకులకు సహకరించి ఏక పక్షంగా వ్యవహరించి ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఏట మధుకర్ ఆత్మ శాంతి చెందాలని బీజేపి నాయకులు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజేశం యాదవ్, మాడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సెగ్గం మల్లేష్, మహిళ మోర్చా అధ్యక్షురాలు మేడి విజయ, శక్తి కేంద్రం ఇన్చార్జులు కొమ్ము కుమార్ యాదవ్, వేల్పుల సతీష్, ఓబిసి నాయకుడు ఆవిడ సురేష్, మరియు నాయకులు గాలి పెల్లి భూషణ్, పాల్గొన్నారు



## దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్ మాతృమూర్తి కీర్తిశేషులు విమలమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య,గాంధీ పదం మండల అధ్యక్షులు బోడిపుడి గోపీనాథ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు పుల్లారావు,పట్టణ కాంగ్రెస్ నాయకులు టీవీ రెడ్డి,మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, తొండల గోపవరం గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ,చింతల రాము తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ గల్లంతు



మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపల్లి జిల్లా అంతర్గామ.బి.ఆర్.ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదు మాటలు తప్ప బానోత్ తిరుపతి నాయక్అంతర్గాం మండలంలో రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎవరు వస్తారో రండి చూసుకుందాం అంతర్గాం గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందిగత టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి జరిగిన మోసాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తా అంటున్నా బానోత్ తిరుపతి నాయక్ శాసనసభ్యులు ప్రజా నాయకులు అభివృద్ధి ప్రదాత నాయకత్వంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులను ప్రతి గడపకు చేరవేరుస్తాను బానోత్ తిరుపతి నాయక్బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి బానోత్ తిరుపతి నాయక్ నియోజకవర్గనికి బి ఆర్ ఎస్ పార్టీ బొందల గడ్డగా చేస్తే అభివృద్ధి గడ్డగా చేసుకుంటూ ముందుకు వెళ్తున్న రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఏం ఎస్ ఠాగూర్ నాయకత్వనికి బలపరచడం మే నా లక్ష్యం అంటున్న బానోత్ తిరుపతి నాయక్అంతర్గం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బానోత్ తిరుపతి నాయక్ గారు, బిఆర్ఎస్.పార్టీ ను వీడి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా ఎమ్మెల్యే ఠాగూర్ హరిష్ రావు తన చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఇది మండల రాజకీయాల్లో కీలక పరిణామంగా భావించబడుతోంది. కాంగ్రెస్ పార్టీ బలపడుతోందన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిటి బాలరాజు ,పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి,పర్షవేణి శ్రీనివాస్ బయ్యు,మనోహర్ రెడ్డి,అంతర్గం టి టి ఎస్ మాజీ సర్పంచ్ నూక రాజు,గీత శంకర్ రెడ్డి,సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ గోలివాడ,అంతర్గం కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషాఈ సంఘటన అనంతరం తిరుపతి నాయక్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎరువుల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు నాయకత్వంలో రామగుండం అభివృద్ధి ప్రదాత మా నాయకులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ గారు.ప్రతి గ్రామంలో ప్రతి గల్లీలో అభివృద్ధి చేస్తున్నారు ప్రజలందరూ సహకరించాలని కోరారు, 24 గంటలు రామగుండం అభివృద్ధి కోసం తిరుగుతూ గల్లి గల్లిలో ప్రతి గ్రామ గ్రామంలో అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్ననా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ "ప్రజా సమస్యల పట్ల ప్రాధాన్యతనిచ్చే పార్టీగా కాంగ్రెస్ ఉందని, అభివృద్ధి పథంలో ముందు నడుస్తున్న నాయకత్వం ఉన్న పార్టీకి తాను మద్దతు తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు.ప్రాంతీయ రాజకీయాల్లో ఇది ఒక ముఖ్యమైన మలుపుగా భావించబడుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఇది కొత్త ఊపును ఇచ్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## నటుడు శ్రీకాంత్ భరత్ వెంటనే క్షమాపణలు చెప్పాలి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 11 హైదరాబాద్ జాతిపిత మహాత్మా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నటుడు శ్రీకాంత్ భరత్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ డిమాండ్ చేశారు. నటుడు శ్రీకాంత్ భరత్ పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఐడియల్ ఆఫ్ పీస్ గా కొనియాడే మహాత్మా గాంధీ పై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని వీరసావర్కర్ వారసులమని చెప్పే నటుడు శ్రీకాంత్ భరత్ మహాత్మా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తాము శాంతియుత మార్గంలో పోలీసులకు ఫిర్యాదు చేశామని తాము గాంధీ వారసులమని శాంతియుతంగానే పోరాటం చేస్తామని ఆయన అన్నారు.



## కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిఖనిశుక్రవారం ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గ అభివృద్ధి సంబంధిత పలు అంశాలపై చర్చించారు. ఇందిరమ్మ హౌసింగ్ బిల్లులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా, రామగుండం మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్టిపిసి సంస్థ .సి ఎస్ ఆర్. నిధుల నుండి తగిన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అంతర్గం మరియు పాలకుర్తి మండలాలలో రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణానికి కావలసిన నిధులను కేటాయించాలని కూడా ఎమ్మెల్యే కోరారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## బీసీ హక్కుల కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 11 హైదరాబాద్ ఈ నెల 12న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశము హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని డాక్టర్ రాజ బహదూర్ గౌర్ హాలులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాటిపాముల వెంకట్రాములు , దూళిపాల ధనుంజయ నాయుడు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే విధించడం తదనంతర పరిణామాలు సమావేశంలో చర్చించబడతాయని, బీసీ రిజర్వేషన్ల ఇతర న్యాయమైన డిమాండ్స్ సాధనకై సమావేశంలో చర్చించి తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సమితి సభ్యులు ,ఆహ్వానితులు సకాలంలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



మన సాక్షి గొంతుక గోదావరిఖనిఎన్టిపిసి ఏరియా.15 కోట్లతో ఎన్ టి పి సి లో రోడ్లు మరియు డ్రైనేజ్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయిరామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఎన్ టి పి సి మిలీనియం హాల్లో నిర్వహించిన ఎన్ టి పి సి.వ్యాపారస్తుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ు సుమారు 15 కోట్ల తో ఎన్ టి పి సి.రోడ్లు మరియు డ్రైన్ అభివ్రుద్ధి పనులు జరుగుతున్నాయిరామగుండం ప్రాంత అభివృద్ధి దిశగా మీరు అందిస్తున్న సహకారం నాకు ఎంతో ప్రేరణ కలిగిస్తోంది. ఎన్ టి పి సి రోడ్ల వెడల్పు పనుల విషయంలో అందరూ చూపుతున్న మద్దతుకు హృదయపూర్వక ధన్యవాదాలు," అని తెలిపారు.అలాగే, ఎన్ టి పి సి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సర్వీస్ రోడ్లు మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ద్వారా సౌకర్యాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు, కార్మికులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో నిరుద్యోగులు...


మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 11 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రసవత్తరంగా మారనుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిరుద్యోగులు మేము కూడా పోటీలో ఉంటామని సంచలన ప్రకటన చేశారు. బైపోల్లో పోటీ చేసేందుకు తాము సిద్ధమని వారు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక జనరల్ నోటిఫికేషన్ ఇవ్వకుండా 30 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేసిందని వారు అన్నారు. ఈ క్రమంలో జిపిఓ ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ డీఎస్సీ గ్రూప్ వన్ టూ త్రీ ఫోర్ నోటిఫికేషన్ల కోసం పోరాడుతున్న దాదాపు 30 మంది నిరుద్యోగులు ఈ పోటీలో ఉంటామని వారు తెలియజేశారు.



# మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మేడిదపల్లిలో పశు వైద్య శిబిరం

### పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి





తిరుమలాయపాలెం అక్టోబర్ 11 //మన సాక్షి గొంతుక// న్యూస్మండలంలోని మేడిద పల్లి గ్రామం లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో పశు వైద్య శిబిరం నిర్వహించినారు పశు వైద్య శిబిరాన్ని మదనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి ప్రారంభించారు ఈ శిబిరానికి ముఖ్య అతిథులకు వచ్చిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొని రైతుల పశుపాలకుల ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు ఆర్థిక అభివృద్ధికి పస్సంపద కీలకమని, పశువులు ఆరోగ్యంగా బాగుంటే పాల ఉత్పత్తి పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయని ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. శిబిరంలో పశువులకు ఉచిత చికిత్సలు అందించడంతోపాటు వ్యాధి నిరోధక టీకాలు పోషకాహార సలహాలు సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. మార్కెట్ కమిటీ శాఖ అధికారులు పర్యవేక్షణలో శిబిరం సజావుగా కొనసాగింది. స్థానిక రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ పశువులకు వైద్య సేవలు పొందారు పశువులు రోగ నిర్ధారణ, క్రిమినాశిని మందులు పంపిణీ తో రైతుల సంతృప్తి వ్యక్తం చేశారు.మండల పశువర్ధక అధికారి షేక్ జానీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా పశువు ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడం వ్యాధులు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు శాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పశు వైద్య శిబిరం నిర్వహించడంలో స్థానిక రైతులు కీలక పాత్ర పోషించినారు. గ్రామీణ రైతులకు పోస్టు సమర్థక శాఖ చేపట్టిన ఈ శిబిరం ఆర్థిక అభివృద్ధి పశువారికి రక్షణకు దోహదపడుచరేగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు,వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి ఏఎంసీ సెక్రెటరీ వీరాంజనేయులు, సుబ్లేడు పశువైద్యాధికారి షేక్ జానీ, డాక్టర్ భవిత, తదితరులు పాల్గొన్నారు.

# బాధపడకు నేను ఉన్న....

### ఇంటికెళ్లి ఆర్థిక సహాయం అందించిన రామన్న....

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ,మృతుల కుటుంబాలకు ఆపదలో నేనున్నానని, బాధపడవద్దని తన వంతు సహాయంగా ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.పోచన్నపేట గ్రామానికి చెందిన ఆరె మల్లేష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగినది. ఈ వార్త తెలుసుకున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాముల యాదవ్ వారి కుటుంబాని పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి ,5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు .వారి కొడుకు ఆరె ప్రవీణ్, వీరి వెంట గౌడ సంఘం అధ్యక్షులు తీగల నాగేష్ , బొందుగుల మల్లేష్, నర్మట బాలరాజు, దత్తపు లాజర్, బుడిగే రామచంద్రం, సద్ది నర్సిరెడ్డి, మామిడి ఐలయ్య, నర్సింగా ఎల్లేష్, కోక్కలకొండ సిద్దయ్య, శ్రీపతి అనిల్ కుమార్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధం...

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి







మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండల ఇంచార్జి బండకింది హరిబాబు అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమం ముఖ్య అతిథి గా కొమ్మూరి ప్రశాంత్ పాల్గొని ముఖ్య కార్య కర్తలతో కలసి మాట్లాడారు. ప్రజా సంక్షేమ పథకాలెన్నో ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుంది. మన ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు 80 వేల ఉద్యోగాలు, ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు ప్రమోషన్లు. రైతు బంధు, ఎక కాలం లో 2 లక్షల రుణమాఫీ చేసింది మరియు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప 10 ఏండ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఊరికి ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టించలేదు మన ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేనటువంటి పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు విడుతల వారీగా ఇవ్వడం జరుగుతుందని స్థానిక సంస్థ ల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,ప్రధాన మండల కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, ఇజ్జగిరి రాములు,జిల్లారాజేశ్వర్, రవీందర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, నల్లగొని బాలకిషన్ ,నిడిగొండ శ్రీనివాస్ , టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్,వంచ వెంకట్ రెడ్డి, గిద్దల రమేష్, జ్యోతి భాస్కర్ ,నరేష్ , గుర్రం బాలరాజు, బొట్టు గణపతి,కోక్కలకొండ బాబు, కొండా హరికృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పైసా రాజశేఖర్ కు ఘన సన్మానం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా 10 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోషల్ వాయిస్ ఫౌండేషన్ మరియు జనగామ రచయిత సంఘల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుగా దానికి ముఖ్య అతిధిగా తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని జిల్లా ఉద్యమ కారులకు సన్మానం చేయడం జరిగింది,ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ కారుడు పైసా రాజశేఖర్ ను శాలువ తో సత్కరించటం జరిగింది.



## పోషణమే ప్రాణాధారం స్త్రీల ఆరోగ్యమే సమాజ బలం!



షాద్ నగర్.మన సాక్షి గొంతుకరంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నర్సప్పగూడ అంగన్వాడి స్కూల్‌లో పోషణ అభియాన్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీబాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మాట్లాడుతూ ు "పోషకాహారం మానవ శరీరానికి అవసరమైన మూలపదార్థాలను అందిస్తుంది. ఇది శరీర శక్తిని పెంచి, బరువును నియంత్రించి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచి, మానసిక ఆరోగ్యాన్నీ మెరుగుపరుస్తుంది" అని వివరించారు.స్త్రీలు సమతుల ఆహారం తీసుకోవడం అత్యవసరమని ఆమె సూచించారు. పండ్లు, కూరగాయలు విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా అందిస్తాయని చెప్పారు. ధాన్యాలు శక్తికి మూలమని, ప్రోటీన్లు కండరాల పెరుగుదలకు ఉపకరిస్తాయని, కాల్షియం ఎముకలకు దృఢత్వాన్ని ఇస్తుందని తెలిపారు. అలాగే నీరు శరీరాన్ని హైడ్రేట్ చేసి టాక్సిన్లను బయటకు పంపుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శోభారాణి, సౌభాగ్య, ఆశవర్కర్లు లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి కేంద్రం మండలంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ డే



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో నేడు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం  ఆర్టిఐ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఛైర్మన్ అయిల్నేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.సమాచార హక్కు చట్టం యొక్క ఆవశ్యకతను, ప్రాముఖ్యతనుసమాచార హక్కు చట్టం అనేది దేశంలోని ప్రతి పౌరుడికి లభించిన అత్యంత శక్తివంతమైన సాధనం.ఇది ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను పెంచి,ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని అలాగే అవినీతి నిర్మూలనకు అస్త్రంల పనిచేస్తుంది ప్రభుత్వ పాలనలో, సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను ప్రశ్నించడానికి, వెలుగులోకి తీసుకురావడానికి ఆర్టిఐ చట్టం ఒక ముఖ్యమైన అస్త్రం అని తెలిపారు.ప్రజలు చైతన్యవంతులు కావాలి  కేవలం చట్టం ఉంటే సరిపోదని,ప్రజలు చైతన్యవంతులై తమ హక్కులను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడు తమ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులు, పథకాల వివరాలు తెలుసుకోవడం ద్వారానే నిజమైన సామాజిక బాధ్యత నెరవేరుతుందని అన్నారు.ప్రభుత్వ అధికారుల బాధ్యత సమాచారాన్ని కోరినప్పుడు ప్రభుత్వ అధికారులు సకాలంలో, స్పష్టమైన వివరాలను అందించే బాధ్యతను గుర్తుంచుకోవాలని, పారదర్శకంగా వ్యవహరించాలని ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందించారు. ప్రజలకు ఆర్టిఐ ద్వారా సమాచారం పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అలాగే మానవ హక్కులకు సంబంధించిన ఎలాంటి న్యాయపరమైన సందేహాలు ఉన్నా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ను సంప్రదించవచ్చని తెలిపారు.మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఎలాంటి న్యాయపరమైన సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నా, ప్రజలకు న్యాయం అందించేందుకు కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ హక్కుల గురించి అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా పారదర్శక పాలనలో భాగస్వాములు కావాలని శ్రీనివాసరావు ఆకాంక్షించారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ నక్క రమేష్, జగిత్యాల జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పద్మ, జగిత్యాల జిల్లా మహిళ కన్వీనర్ శైలజ, జగిత్యాల జిల్లా ఇంచార్జి సంగేమ్ ముత్తయ్య,గొల్లపెల్లి మండలం ప్రెసిడెంట్ నరహరి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ సతీష్ మండలం ఎక్సూటివ్ మెంబెర్ రామ్ చందర్సామాజిక కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా అశోక్ యాదవ్ జన్మదిన వేడుకలు ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 11 హైదరాబాద్ మండల కేంద్రంలో మృదు స్వభావి సామాజిక సేవలో రెండుసార్ల డాక్టరేట్ పొందిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ జన్మదిన వేడుకలు,తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ యాదవ్ ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జలుపుల రాజకుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి,మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్,చెవ్వ శివ యాదవ్,మండే కొమురయ్య యాదవ్,బోహిని శ్రీనివాస్ యాదవ్,కొమ్ము కుమార్ యాదవ్,కొండలో ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్,  గాదె తిరుపతి యాదవ్, దార వేణి తిరుపతి యాదవ్,పున్నం యాదవ్,దాసరి ప్రకాష్ యాదవ్,చంద్రమౌళి నాయకులు పాల్గొన్నారు.



## సి.యం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ

మన సాక్షి ప్రతినిధి  ఏడుకొండలు  నల్లగొండ జిల్లామిర్యాలగూడ ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందునాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా పట్టణం లోనిఅంగడి బజార్ వాస్తవ్యులయం.శారద కిసీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన పదిహేను వేల రూపాయల చెక్కును అందజేస్తున్న నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి

## శంకర్‌పల్లిలో నేటి నుంచి 14 వరకు పల్స్ పోలియో:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుంచి 14 వరకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ డా. రేవతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డా. రేవతి మాట్లాడుతూ 0-5 ఏండ్లలోపు పిల్లలకు 34 బూతుల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉంటాయన్నారు. ప్రజలు తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా. రేవతి కోరారు.



## పెద్దంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం

మన సాక్షి గొంతుక గోదావరిఖనిఅంతర్గాం.పెద్దంపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి గారి నివాసంలో తేనేటి విందుకు హాజరైన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరి అనంతరం కౌశిక హరన్నను బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్కరించారు వారిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ సీనియర్ నాయకులు కరివేద శ్రీనివాసరెడ్డి బండి మహేష్ బండి శ్రీనివాస్ మేరుగు రమేష్ ఆముల పెద్ద శ్రీనివాస్ కన్న తిరుపతి మహేష్ చిన్న గౌడ్ తదితరులు ఉన్నారు

## యువకుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన అనిల్ కుమార్





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంత్రిపురారం మండలం కొనతాలపల్లి గ్రామానికి చెందిన యువకుడు పగిడి రమేష్ యాదవ్ అకాల మరణం చెందడం జరిగినది అట్టి విషయాన్ని గ్రామ యువత ద్వారా తెలుసుకొని వారి గ్రామానికి వెళ్లి పూల మాల తో పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన హై కోర్ట్ న్యాయవాది, ఏ కె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, నియోజకవర్గ బిసి సంఘం నాయకులు గుంగుల అంజి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్,రావుల కోటేష్ యాదవ్, గంగుల లింగస్వామి, జానపాటి వేణు యాదవ్,వెంకన్న యాదవ్, మన్నెం కోటి,రాము, లక్ష్మణ్, గోవింద్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.



## అంతర్గాం మండలం( టి టి ఎస్ ) అంతర్గాం ప్రాంతంలోని మహిళల ఆహ్వానం

మన సాక్షి గొంతుక గోదావరిఖని  శనివారంఏర్పాటు చేసిన మహిళా సమావేశంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్  సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్  మహిళలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి కుటుంబ, సామాజిక మరియు ఆర్థిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి దేశాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుందని, ప్రతి మహిళ తన జీవితంలో ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మహిళలు స్వయం సహాయక సమూహాల ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న మహిళా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని వారు సూచించారు. అంతేకాక, గ్రామస్థాయి మహిళలతో సమయం గడుపుతూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్  మాట్లాడుతూ, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్  మహిళల కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, భవిష్యత్తులో కూడా ప్రతి మహిళ ఎదుగుదలకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రామగుండం ఎయిర్‌పోర్ట్ కల నిజం దిశగా మరో అడుగు!



మన సాక్షి గుంతక గోదావరిఖనిపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం.పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలిపారు , రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అధికారికంగా ?40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా( ఏ ఏ ఐ )కు ప్రీ-ఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించింది. ఇది రామగుండం ఎయిర్‌పోర్ట్ స్థాపన దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (టి ఆర్%ఁ% బి) ఈ ఆదేశాలు జారీ చేసింది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో 591 ఎకరాల భూమి పై గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుంది.వంశీకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మనం కోరుకున్న రామగుండం ఎయిర్‌పోర్ట్ కల ఇప్పుడు సాకారం అవుతోంది. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా మన పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు, సింగరేణి సిబ్బందికి, విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది. హైదరాబాద్‌కి గంటల కొద్దీ ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇది మన ప్రాంతానికి నూతన ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను తెస్తుందిఅని అన్నారు.అలాగే ఆయన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ,అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. ప్రీ-ఫిజిబిలిటీ స్టడీ పూర్తయిన తరువాత, సెంటర్ ఫిజిబిలిటీ స్టడీ చేపడుతుంది. రామగుండంలో ఎయిర్‌పోర్ట్ స్థాపన వరకు నా పోరాటం ఆగదుఅని గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.ఆయన కాకా గారి ఆత్మను స్మరించుకుంటూ, పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదం మరియు మద్దతుతో ఈ కలను నిజం చేసే వరకు తాను అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.



# బాలికలు ఉన్నతంగా ఎదగాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 11మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో శనివారం రోజున మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అడ్లూరి కాంత కుమారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది. బాలిక విద్య మరియు సాధికారత అనే శీర్షిక ఆధారంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంత కుమారి మాట్లాడుతూ బాలికలు జనాభాలో బాలుర తో సమానంగా ఉన్నప్పటికీ విద్యలో మరియు ఉద్యోగాలు సాధించడంలో కూడా ముందుండాలని, ఆడపిల్లలు బాగా చదువుకొని తమ కాళ్లపై నిలబడాలని అందుకోసం ఖచ్చితంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని చేరేవరకు పోరాడాలని, ముఖ్యంగా సోషల్ మీడియా పట్ల సెల్ పోన్ వాడకం పట్ల జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలని, సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకురాలు జ్యోతి,లీడ్ ఇండియా శిక్షణ తెలంగాణ మేనేజర్ ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు తాదూరి శ్రీనివాస్,ఆచార్య టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మనిషి జీవితాన్ని సమతుల్యం చేసే
# శాస్త్రం యోగ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో గల శ్రీ ఆదర్శ విద్యాలయం నందు యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ మాట్లాడుతూ మనిషి జీవితాన్ని సమతుల్యం చేసే శాస్త్రం యోగ అని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతిరోజూ యోగా సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా,మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయనీ, ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించే ఉత్తమ మార్గం యోగ అని ఆయన చెప్పారు.ప్రతిరోజూ కొద్ది నిమిషాలు యోగా అభ్యాసం తప్పనిసరి చేస్తే,విద్యార్థుల మానసికశారీరక అభివృద్ధి సహజంగా జరుగుతుందన్నారు.యోగా గురువు ఆత్మకూరి నాగేశ్వరరావు విద్యార్థులకు సూర్యనమస్కారాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా అరుణ్ కుమార్,ఉపాధ్యాయులు రేణుక,అమరబోయిన సురేష్ , శ్రీనివాస్,ప్రశాంతి,పుల్లారావు, సుధాకర్,పార్వతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా
# ఇంటర్నేషనల్ స్కూల్



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను సభందిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.పనులను త్వరతగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు.పేద విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం,భట్టి విక్రమార్క ఎంతో కృషి చేస్తున్నారు.అందులో భాగంగానే ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను నిర్మిస్తున్నారని తెలియజేశారు. ఈ నిర్మాణాన్ని భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల్లో దశల వారిగా నిర్మిస్తారని చేబ్రోలు రమ పేర్కొన్నారు.




# వాలీబాల్ లో సత్తాచాటిన విద్యార్థులను శాలవలతో సత్కారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:జోనల్ లెవెల్ వాలీ బాల్ అండర్ 14 లో నందివనపర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2వ స్థానం కైవసం చేసుకున్న సందర్బంగా విద్యార్థులకు, పి ఈ టీ శ్రీనివాస్ కు, ఉపాధ్యాయులతో కలిసి కొంగరి లింగం ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. శాలువాలతో విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా లింగం మాట్లాడుతూ క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి క్రీడల్లో సైతం ప్రతిభ కనబర్చాలని వివరించారు. విద్యార్థులకు ప్రోసాహిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జోనల్ లెవెల్ లో జరిగిన ఆటల పోటీలలో వాలిబాల్ అండర్ 14 విభాగం లో 46 టీం లు పోటీపడగా అందులో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి పాఠశాల విద్యార్థులు 2వ స్థానం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నందివనపర్తి స్కూల్ విద్యార్థులు ఆనాటి నుంచి చదువులో, గేమ్స్ లో ముందుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కిషన్ నాయక్, వెంకటేశ్వర్లు, పిఈటీ శ్రీనివాస్, రమేష్ గ్రామస్తులు కొండాపురం శివ కుమార్, పంది దశరథ పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 11 చేగుంట మండల కేంద్రంలోని చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు . రోగులకు అందిస్తున్న వైద్య సేవలు పీహెచ్‌సీని తనిఖీ చేయడంతోపాటు అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై దవాఖాన లో ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు, రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరా తీశారు పల్లె దవాఖాన లో పరిశుభ్రంగా ఉంచుకోవడం,వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే.



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గం ప్రతినిధి మంద అశోక్ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్లో తూరుగంటి అంజయ్య మాదిగ ఎంఎస్పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గారి అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎంఎస్పి ఎంఆర్పిఎస్ ఇన్చార్జి వర్యులు కందికట్ల విజయ్ మాదిగ మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని,ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామ్యా వాదులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన వారు,కులమతాలకతీతంగ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల నరసింహారావు,బాకీ శ్రీను, తూరిగంటి రాము,ఆదూరి శ్రీను,చింతరాల నాగభూషణం,సురేష్ ముత్తారావు,నాగేశ్వరరావు ఎక్కిరాల,సూరపల్లి నాగేశ్వరరావు,గోపి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారునికి ఘన సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా 10 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోషల్ వాయిస్ ఫౌండేషన్ మరియు జనగామ రచయిత సంఘాల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుగా దానికి ముఖ్య అతిధిగా తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని జిల్లా ఉద్యమ కారులకు సన్మానం చేయడం జరిగింది,ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ కారుడు పైసా రాజశేఖర్ ను శాలువ తో సత్కరించటం జరిగింది.ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి పైస రాజశేఖర్ మాట్లాడుతూ జనగామ అంటేనే పోరాటం, జనగామ అంటేనే చైతన్యం,జనగామ అంటేనే ధిక్కార స్వరం,ఘన చరిత్ర కల్గిన జన హృదయపుపోరు నినాధమే జన'గామ అని అందుకే జనగామ అనేక పోరాటాలకు పురుడు పోసిందని, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరినిచ్చిందని, నిజాం నిరంకుశ రజాకార్ల మూకలపై తిరుగుబాటు బావుటానెగరేసి దొరలను గడిల నుంచి తరిమిందని ఈ మట్టికి అంతా శక్తి ఉన్నది అని వారు అన్నారు.పెరుమోసిన గొప్ప ఉద్యమకారులను, విప్లవకారులను, ప్రజా కవులను కన్నది, ఉత్తర, దక్షణ తెలంగాణను కలిపే రవాణా మార్గం ఉన్నది, అణిచివేతలకు తిరుగుబాటే మార్గమని చాటి అనేక ఉద్యమాలకు చిరునామాగా నిలిచిందని అన్నారు.పాలకులు మొదటి జిల్లా అని మాటిచ్చి తప్పితే, ఆమాట ఇచ్చినోళ్ళకు ముచ్చెమటలు పట్టించి పోరాటాల ద్వారానే పోరాడి జిల్లాను సాధించినది జనగామ అని నేటి 33 జిల్లాల తెలంగాణ ముఖచిత్రం మధ్యలో సెంటరై నిలిచి పోరాట మందారమై మెరిస్తున్నదే మన జనగామ అని అన్నారు.జిల్లా పోరాటంలో నాపాత్ర సైతం ఉన్నందుకు గర్వపడుతూ, జిల్లా ఏర్పడి 10వ సంవత్సరం అవుతున్న ఈ శుభ సందర్భంగా నాడు చేసిన పోరాట రూపాల్ని యాదిచేస్తూ అదే స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి కూడా నేడు సిద్ధం కావాలని సందేశమిస్తూ ప్రజలకు మా శు భాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం కార్యవర్గం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా నియమితులైన డీజీపీ శివధర్ రెడ్డిని, బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్ కుమార్ , ఉపాధ్యక్షులు ఎలమొని భాస్కర్ , లైబ్రరీ సెక్రెటరీ నిట్టు పాండు మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించి, పూల బొకే ను అందించి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో మొత్తం ఎన్ని కోర్ట్స్ కేసులు ఉన్నాయి, వాటిలో క్రిమినల్ కేసులు డిస్పోసల్ గురించి, కోర్టులో మౌలిక వసతుల గురించి, సీనియర్ న్యాయవాదుల గురించి అడిగి సీనియర్ న్యాయవాదుల గురించితెలుసుకున్నారు. కొత్తగా ఇబ్రహీంపట్నం కోర్టు భవన సముదాయం కోసం ప్రభుత్వం 12 (10o2) కోర్ట్స్ భవన సముదాయాన్ని కేటాయించిన విషయాన్ని వారికి తెలియజేశారు. దానికి వారు ప్రభుత్వము నుంచి నా వంతు సహాయం సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఆ తర్వాత ఇబ్రహీంపట్నం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి పాపి రెడ్డిని కలిసి, ప్రభుత్వం 120 కోట్లతో రూపాయలతో అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన10o2 (12) కోర్ట్స్ భవన సముదాయాలకు నిధులు కేటాయించుటకు సహకరించాలని, దానికి సంబంధించిన పనులు త్వరగా చేయాలని విన్నవించారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ కోర్టు భవన సముదాయానికి సంబంధించిన నిధుల కేటాయింపులో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరగా పూర్తయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



అక్టోబర్11మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఏం)మండల కేంద్రం లో సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ ప్రతి బాలిక మహాలక్ష్మి అని బాలికల పట్ల చిన్నచూపు ఉండకూడదని,అందరు బాలికల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు,ప్రతి బాలిక ఆ ఇంటి ఆణిముత్యం కావున బాగా చదివించి పేరు ప్రఖ్యాతలు పొందాలని మనస్ఫూర్తిగా బాలికల పైన తన కున్న ఆప్యాయతను తెలియచేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు,

## రాయన్నపేటలో మహిళా దొంగ అరెస్ట్

చిత్తు కాగితాలు,ప్లాస్టిక్ వస్తువులు ఎరుకుంటూ ఇంట్లోకి చొరబాటు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ మంద అశోక్ బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలో దొంగతనానికి పాల్పడిన మహిళను గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. చిత్తు కాగితాలు,పాత ప్లాస్టిక్,పేపర్లు, పాత సామాన్లు వేరుచేసే వాళ్లమని చెప్పి గ్రామాల్లో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. తాళాలు పగలగొట్టి ఇంట్లో దొంగతనంగ్రామంలో ఒక ఇంటి తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించిన ఆ మహిళ, ఇత్తడి మరియు రాతిండి సామాన్లను దొంగిలించిందని సమాచారం. గ్రామస్థుల అప్రమత్తతతో పట్టుబడిగ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆ మహిళను గ్రామస్తులు గమనించి ప్రశ్నించగా, ఆమె దొంగతనం చేసిన విషయం వెలుగుచూసింది. వెంటనే గ్రామస్థులు ఆమెను అదుపులోకి తీసుకొని బోనకల్ పోలీసులకు అప్పగించారు.



### తెలంగాణ ప్రోగ్రెసి ఆధ్వర్యంలో ఘనంగా కొత్తపల్లి

## గురు ప్రసాద్ కి సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్ హైదరాబాద్ లోని రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవన్ లో రాష్ట్ర తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి గురుప్రసాద్ గారికి ఘన సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు ప్రసాద్ యొక్క సేవలు మరువలేనివి వారి యొక్క సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీష,రాష్ట్ర టీపిటియు అధ్యక్షులు ఎం రాధాకృష్ణన్,ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వేణుగోపాల స్వామి అన్ని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## 2000- 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని నోముల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 ఏడవ తరగతి పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులు, విద్య బోధించిన ఉపాధ్యాయులు 25 సంవత్సరాల తర్వాత మన్నెగూడ రిసార్ట్ లో కలుసుకొని, ఆనాటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో ఆనందంగా రోజంతా గడిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం , పాపి రెడ్డి , గాలయ్య , సంధ్యారాణి , గ్లోరీ , చక్రపాణి, బాల్యమిత్రులు శ్రీనివాస్, విజయ్, కరుణాకర్, రజినీకాంత్, భాస్కర్,మహేష్, నరసింహ, రాజు, రవణమ్మ,కల్పన, స్వాతి, ఉమ, రజిత, తదితరులు పాల్గొన్నారు.



## నారి శెట్టి అన్నపూర్ణమ్మకు సిపిఎం నివాళులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్మధిర మండల పరిధిలో గల బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో నారిసెట్టి సీతారాములు సతీమణి నారిసెట్టి అన్నపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మధిర పట్టణంలోని ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు మరియు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు నందిపాటి మనోహర్ డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య పడకంటి మురళి నాయుడు శ్రీరాములు మరియు ఇతర నాయకులు నారిశెట్టి అన్నపూర్ణమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.




## డిసిసి అధ్యక్షుడి ఎన్నికకు కసరత్తు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:సంఘటన్ సృజన్ అభియాన్- తెలంగాణ కార్యక్రమం థీమ్‌తో టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు ఎన్నిక కోసం అధిష్టానం శనివారం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్,టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకరయ్య, ఎం.డి.అవేజ్,శ్రీకాంత్, జువ్వాడి ఇంద్ర పాల్గొని దరఖాస్తు ఫారం ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని,ప్రతి నాయకుడితో తాము వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ,ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కూడా అధికారికంగా తన దరఖాస్తును ఏఐసీసీ,టీపీసీసీ అబ్జర్వర్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మా ఇంట్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మాన్ని తొలగించండి



తిరుమలాయపాలెం అక్టోబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్// తిరుమలాయపాలెం మండల పరిధిలోని చంద్రు తండా గ్రామపంచాయతీ శివారు లకావత్ తండలో తన ఇంటి ఆవరణ లో ఉన్నటువంటి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తొలగించమని ఎన్నిసార్లు ప్రాధేయపడిన కానీ విద్యుత్ అధికారులు విని పెడచెవిన పెడుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తూ. తన గృహంలోఉన్నటువంటి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు అర్జీలు పెట్టినా గాని స్వయంగా మంత్రి చేతికి వాళ్ళు పలు దఫాలుగా దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు వాపోతున్నాడు తన కుటుంబంలో ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మ ను తక్షణమే తొలగించాలని కోరుచున్నాడు. గతంలో విద్యుత్ అధికారులకు దరఖాస్తులు కూడా ఇవ్వడం జరిగిందని. ట్రాన్స్ఫార్మర్ మా ఇంట్లో ప్రమాదకరంగా ఉందని చిన్నపిల్లలు ఆడుతున్నారని ఏ క్షణమైన ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని తక్షణమే దాన్ని తొలగించాలని మంత్రిగారి పర్యటనలో స్వయంగా కూడా మా ఇంట్లో ఉన్న ట్రాన్స్ఫార్మ ను తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశాడు తక్షణమే స్పందించిన మంత్రి తక్షణమే ట్రాన్స్ఫార్మను తొలగించి మరొక దిక్కుకి మార్చవలసిందిగా ఆదేశించినారు ఇకపై కరెంటు విషయంలో నా వద్దకు ఎలాంటి అర్జీలు రాకూడదని విద్యుత్ అధికారులను హెచ్చరించినారు

# చినుకు పడితే చిత్తడే..




తిరుమలాయపాలెం // మన సాక్షి గొంతుక న్యూస్//గత 8 సంవత్సరాల నుండి రోడ్ లేక హరిగోసలు పడుతూ జీవనం సాగిస్తున్న గ్రామ ప్రజలు,చినుకు పడితే చిత్తడి అన్న చందాగా. తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్.గ్రామ డబుల్ బెడ్రూమ్స్ దారి పరిస్థితి నెలకొంది.మండలంలోని హస్నాబాద్ గ్రామంలోని, బచ్చోడు గ్రామానికి వెళ్లే మార్గం లో,2018 సంవత్సరం లో గత ప్రభుత్వం 18డబులు బెడ్రూమ్స్ ఇండ్లను నిర్మించి,అర్హులకు అందించారు.ఇండ్లయితే నిర్మించి అర్హులకు అందించారు కానీ,ఆ ఇండ్లకు వెళ్లేందుకు మాత్రం,ఒకే ఒక మార్గంమైన దారిలో ప్రణాళిక బద్ధంగా రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నాటి పాలకులు వదిలేశారు.అలా వదిలేసిన దారే,ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ నివాసుల పాలిట శాపంగా మారింది.మొత్తం ఆ ప్రాంతంలో 50కుటుంబాలు నివాసం ఉంటున్నారు.రైతు వేదిక సైతం అక్కడే నిర్మించారు.కాగా 30కుటుంబాలకు రావడానికి అయినా, పోవడానికి మార్గం ఈ దారిఒకటే దిక్కు.ఇంకా వేరే దారేలేదు.హస్నాబాద్ నుంచి బచ్చోడు గ్రామానికి వెళ్లే మార్గంలో, ఆర్ %�d%బీ రోడ్డు నుంచి డబులు బెడ్రూంస్ వరకు ఉన్న ఈ దారి సుమారు 50మీటర్లే. కానీ వర్షం కురిసిందంటే చాలు, దారంతా బురదమయమై పోతుంది.ఆ బురదలో వాహనాలు కాదు కదా,కనీసం నడవటానికి సైతం వీలు లేకుండా పోతుందని,అయిన తప్పని పరిస్థిలో వెళ్లి ప్రమాదవశత్తు ఎన్నో సార్లు కిందపడినట్లు బెడ్ రూమ్ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వంపు ప్రాంతం కావడంతో, ఊట ద్వారా నీరు ఉబికి బయటకు రావడం, మరియు వాటర్ టాంక్ కుడా అక్కడే ఉండడం వల్ల అధి నిండినప్పుడు, ఆ నీళ్లు రోడ్ మీద కి రాగ, రోడ్ అంతా గుంతలు ఉండడం తో బురదమయం గా మారుతుంది, ప్రభుత్వ అధికారిక సమావేశాలు జరపాలన్న అక్కడ ఉన్న రైతు వేదికలో సమావేశాలు ఏర్పాటు చేస్తారు,సమావేశాలకు అధికారులు వస్తారు పోతారు గానీ ఎంపీడీవో,గ్రామపంచాయతీ సెక్రెటరీ కానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు.స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి,సరైన మార్గం ఏర్పాటు చేసితమ కష్టాలు తొలగించాలని, డబుల్ బెడ్రూమ్స్ నివాసులు వేడుకుంటున్నారు..



## మూలి బుగ్గమ్మ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన
## మాజీ సర్పంచ్ డా: రాజునాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి బుగ్గమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా : రాజునాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయల ఆర్థికంగా సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుగ్గమ్మ కుటుంబ సభ్యులకు ఎల్లవేళల తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, కందికంటి రాందాస్,గుండ్రపల్లి బుగ్గరాములు, యంజాల యాదయ్య,యంజాల వెంకటేష్,గుండ్రపల్లి అరుణ్, కందుకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి




తిరుమలాయపాలెం అక్టోబర్ 12// మన సాక్షి గొంతుకన్యూస్//రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించడం... ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలయపాలెం మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ. 1.32కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90లక్షల అంచనా వ్యయంతో బీ టీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 10లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.జల్లేపల్లి గ్రామంలో రూ. 30లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.హైదర్ సాయి పేట గ్రామంలో రూ. 10లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా తగ్గనీయకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితిని మార్చి... ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదమే ప్రభుత్వానికి బలం కావాలన్నారు. పాలిచ్చే గేదె లాంటి ఈ ప్రభుత్వం ప్రజల దీవెనలతో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, కొప్పుల అశోక్, మంగిలలు,పోట్ల కిరణ్ కుమార్,బాణోత్ సిమ్లా, భూక్యా పండు.%oఎ% ఖాదర్, నాగయ్య, భూక్యా శంకర్, మోహనరావు, చిరంజీవి,దాసరి భద్రయ్య, బానోతో లాలు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,



# యాదవుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లాలో యాదవుల ఐక్యతకు, యాదవుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారుగొల్లపెల్లి మండలం నందిపల్లె గ్రామంలో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనం ఆవరణలో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల హరీష్ దోరగాండ్ల జగన్ జుర్రు శ్రీనివాస్ మోతుకు మహేష్ గడ్డం తిరుపతి లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారుఅనంతరం నందిపల్లె యాదవ సంఘ సభ్యులు మొత్తం 54 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ఈ కార్యక్రమంలోనందిపల్లె యాదవ సంఘ పెద్ద మనుషులు,సభ్యులు అత్తిని మల్లయ్య, ఎక్కల్ దేవి లక్ష్మన్, ఎక్కల్ దేవి భూమేష్, ఏసాల రాజేందర్, ఎక్కలదేవి గంగామల్లు ఎక్కల్ దేవి వెంకటేష్ కారు సుజాత తదితరులు పాల్గొన్నారు..




## నా భూమిని ఆన్లైన్ లో నమోదు చేసి కొత్త పట్టాదార్
## పాస్ బుక్ మంజూరు చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఆన్లైన్ లో తొలగించిన నా భూమిని నాకు పట్టా నమోదు చేసి నూతన పట్టాదార్ పాస్ బుక్ మంజూరు చేయాలని రైతు వరి కుప్పల రాములు అధికారులను వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల చిన రాములుకు ఉట్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 180 లో వారసత్వంగా వచ్చిన రెండు ఎకరాల భూమి కలదు. ఈ భూమికి సంబంధించి రైతు చిన రాములు దగ్గర పాత పట్టాదార్ పాస్ బుక్ మరియు నూతన పట్టాదార్ పాస్బుక్ ఉండి, 2023 సంవత్సరం వరకు రైతుబంధు డబ్బులు కూడా వచ్చేవి.ఆ తర్వాత అతనికి తెలియకుండానే ఆన్లైన్లో ఆయన రెండెకరాల భూమి తొలగించబడింది. గమనించిన రైతు పలుమార్లు అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు.ఆ తర్వాత అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించారు.అనంతరం నీ భూమి నీకు చేస్తామని చెప్పి వెళ్లిన అధికారులు ఇప్పటివరకు చేయలేదు.దీంతో మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించి తన గోడును వెళ్ళబోసుకున్నాడు రైతు రాములు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వారసత్వంగా వచ్చిన తన భూమిని తనకు ఆన్లైన్లో నమోదు చేసి నూతన పట్టాదార్ పాస్ బుక్ మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నాడు.




## ముచ్చర్లలో విద్యా వెలుగు

ముచ్చర్ల, అక్టోబర్ 10(మన సాక్షి గొంతుకముచ్చర్ల గ్రామంలో విద్యా అభివృద్ధి దిశగా ఒక గొప్ప సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇంజమూరి రామచంద్ర రెడ్డి నర్సరీ నుండి 5వ తరగతి వరకు పాఠశాల నిర్మాణం కోసం 350 గజాల భూమిని దానం చేయడం ద్వారా గ్రామ విద్యా రంగానికి అద్భుతమైన బహుమతిని అందించారు.ఈ పాఠశాల నిర్మాణం కోసం సుమారు ?30 లక్షల రూపాయల వ్యయంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. రామచంద్ర రెడ్డి దాతృత్వం పట్ల గ్రామ పెద్దలు, విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా టీఎస్సీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ గ్రామ పెద్దలతో కలిసి రామచంద్ర రెడ్డిని అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు.లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ “ఇలాంటి మంచి మనసు ఉన్నవారు గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావడం నిజంగా ప్రశంసనీయ విషయం. చిన్నారుల భవిష్యత్తు కోసం ఈ స్కూల్ ఒక ఆశాకిరణంలా నిలుస్తుంది. విద్యా అభివృద్ధి ద్వారానే గ్రామం సుస్థిరంగా ఎదుగుతుంది” అని అన్నారు.కార్యక్రమంలో రాజు డీలర్, గడ్డమీద వీరప్ప, రవీందర్, భాషయ్య, శ్రీశైలం, మహేష్, గ్రామ యువకులు పాల్గొని రామచంద్ర రెడ్డి సేవాభావాన్ని ప్రశంసించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై రామచంద్ర రెడ్డి దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆడ పిల్లల శక్తి సమాన హక్కులు, సమాన భవిష్యత్తు



షాద్ నగర్, అక్టోబర్ 11(మన సాక్షి గొంతుకప్రతి బాలిక శక్తివంతం కావాలి%ౌ% ప్రతి ఆడపిల్లకు సమాన హక్కులు లభించాలి%ౌ% అదే సమాజ అభివృద్ధికి మార్గం అని ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నవారు ఉద్ఘాటించారు.“ఆడ పిల్లల శక్తి సమాన హక్కులు, సమాన భవిష్యత్తు” అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, నిర్ణయాలలో భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆశ్రిత ఎన్జీవో మేనేజర్ పర్వతాలు అన్నారు“బాలిక అంటే కుటుంబానికి వెలుగు. ఆమెకు విద్య,




రక్షణ, ఆత్మవిశ్వాసం లభిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. బాల్యవివాహాల నిర్మూలన, స్వీయరక్షణ శిక్షణ, విద్యా హక్కుం ఇవన్నీ ప్రతి బాలికకు అందేలా చేయడం మనందరి బాధ్యత. ప్రతి ఆడపిల్ల కల నెరవేర్చే దిశగా కుటుంబం, సమాజం కలిసి ముందుకు రావాలి” అని పర్వతాలు అన్నారు.కార్యక్రమంలో “జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్” సంస్థకు చెందిన సామాజిక కార్యకర్తలు పద్మ, మమత, రఘు, అనూష పాల్గొని, బాలికల హక్కుల పరిరక్షణపై విలువైన సూచనలు చేశారు. బాలికల స్వీయరక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాల పెంపుపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి స్థానిక మహిళలు, యువతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై చురుకుగా పాల్గొన్నారు.